## సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



శంకరపట్నం/ కరీంనగర్/ అక్టోబర్ 17(అక్షరం న్యూస్)

సీపీఆర్ (కార్డియా పల్మనరీ రిసోసియేషన్) పై అందరికీ అవగాహన కలిగి ఉండాలని 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి, పైలెట్ ఖాజా ఖలీల్ అన్నారు.శంకరపట్నం మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ అత్య వసర పరిస్థితుల్లో ఎవరైనా స్పృహతప్పి శ్వాసతీసుకోడంలో ఇబ్బందిపడే పరిస్థితు లు ఎదురైనప్పుడు గుండె ఊపిరితిత్తుల మధ్యలో రక్తప్రసరణ సరిగా జరిపించేందుకు,మెదడుకు రక్తప్రసరణ జరిగేలా సీపీఆర్ దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మాధవి,ఉపాధ్యాయురాలు సౌజన్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.**



శంకరపట్నం/ కరీంనగర్/ అక్టోబర్ 17( అక్షరం న్యూస్)

ప్రభుత్వం అందించే మద్దతు ధరను ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శంకరపట్నం మండలంలోని తాడికల్, కేశవపట్నం,గద్దపాక,కొత్తగాట్టు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు.దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,పీసీసీ సభ్యుడు,మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు దేవస్థాన టెంపుల్ చైర్మన్ కోరేం రాజి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ,మండల తాడికల్,గద్దపాక,మెట్ పల్లి గ్రామాల సింగిల్ విండో అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి,తిరుపతిరెడ్డి, పార్టీ నాయకుల బండారి తిరుపతి,మొలంగూరు సదానందం,కీసర సంపత్,శంకర్ రెడ్డి,తాడిచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కారు ను ఢీకొన్న ఆటో.. వ్యక్తికి తీవ్ర గాయాలు



శంకరపట్నం/ కరీంనగర్/ అక్టోబర్ 17 ( అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి వీరయ్య లింగాపూర్ నుండి కేశవపట్నం ఆటోలో నెలసరి పెన్షన్ కోసం స్థానిక ఓ బ్యాంకుకు బయలుదేరాడు.కేశవపట్నం బస్టాండ్ సమీపన ముందువెళ్తున్న కారును వెనుక నుండి ఆటో ఢీ కొట్టింది.ఈ ఘటనలో డ్రైవర్ పక్కన కూర్చున్న వీరయ్య ఎడమ భుజానికి,ఎడమ కాలుకు తీవ్ర గాయమైంది.పోలీసులు 108 కి సమాచారం అందించడంతో 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

## డీజీపీ శివధర్ రెడ్డి రాష్ట్ర అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు నేటి యువతకు ఆదర్శం

**తెలంగాణ నూతన డీజీపీ శివధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన :యెర్రా కామేష్**





హైదరాబాద్ /అక్టోబర్ 17/ అక్షరం న్యూస్-: తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అఫ్ పోలీస్(డీజీపీ)గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డిని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి శాలువా తో సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రానికి సమర్థవంతమైన అధికారిగా అయన ఆధ్వర్యంలో శాంతి భద్రతలు అద్భుతమైన పురోగతి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సాధారణ స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు నేటి యువతకు ఆదర్శ ప్రాయమని ప్రశంసించారు.

# నేడే కొత్తగూడెం సిఐటియు కార్యాలయంలో పట్టణ మహాసభ

- **కార్మికులకు సరిపడా జీతాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారూ**
- **అన్ని వర్గాల కార్మికులకు అండగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు: భూక్య రమేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 17/అక్షరం న్యూస్ బీ నేడు శనివారం ఉదయం 10 గంటలకు, కొత్తగూడెం సీఐటీయూ కార్యాలయంలో పట్టణ మహా సభ జరగబోతుందనీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు కార్మిక హక్కుల కోసం వారి జీతాల పెంపుదాల కోసం సంక్షేమం కోసం నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందన్నారు. దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేస్తూ, కులమతాలకతీతంగా అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా నిలబడి పోరాటం చేస్తుందన్నారు. అన్ని వర్గాల కార్మికులకు అండగా నిలబడుతున్న సిఐటియు మహాసభ ను జయప్రదం చేయాలని అన్నారూ. వివిధ రంగాల లో పనిచేస్తున్న కార్మికులు హాజరవుతున్నారని తెలిపారు .సింగరేణి, అంగన్వాడి ,ఆశా వర్కర్లు, ఆటో మొబైల్ వర్కర్లు, ఆటో డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లు, షాప్ ఎంప్లాయిస్ ,పెట్రోల్ బంక్ కార్మికులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, ఆర్టీసీ కార్మికులు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు స్వచ్ఛమిత్ర కార్మికులు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు మున్సిపల్ కార్మికులు తదితర ప్రభుత్వ ప్రైవేటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికులు అందరూ ఈ మహాసభకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ , సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి, సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర కరపద్మ తదితరులు పాల్గొన నున్నారు .ఈ మహాసభలో గత రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన కార్మిక వర్గ పోరాటాలలో సాధించిన విజయాలు తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు తీరు పాలకవర్గాల ప్రభావం కార్మికులపై ఎలా ఉందో సవివరంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకి కార్మిక వర్గ ఐక్యత కోసం కార్మికుల అభ్యున్నతి కోసం కృషి చేసే విధంగా ఈ మహాసభలో నిర్ణయాలు చేయనున్నట్లు వారు తెలిపారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సరిపడా జీతాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి జీతాలు పెంపుదల కోసం ఆకలి బాధలు తీర్చడానికి పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీసులు

- **జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో ఆకస్మికంగా పాన్ షాపుల్లో పోలీసుల తనిఖీలు**
- **అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వండి జిల్లా :ఎస్పీ రోహిత్ రాజు**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 17/అక్షరం న్యూస్‌బీ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం అవగాహనా కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పాన్ షాపుల్లో పోలీస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. నిషేదిత గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను నిర్మూలనే లక్ష్యంగా నిత్యం ఇలాంటి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మరియు భద్రాచలం సబ్ డివిజన్ల వారీగా డిఎస్పీల ఆధ్వర్యంలో పోలీస్ జాగిలాల సహాయంతో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గుర్తించిన గంజాయి హాట్ స్పాట్ నందు కూడా ఇట్టి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయించడం గానీ, రవాణా చేయడం గానీ, సేవించడం గానీ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా వీటితో పాటు ఇతర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. మన జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలు కూడా సమాచారం అందించి సహకారం అందజేయాలని కోరారు.

## రామవరం నాగయ్యగడ్డలో ఘనంగా గ్యార్మి షరీఫ్ ఉత్సవం

- **గ్యార్మి షరీఫ్ ఉత్సవంలో పాల్గొన్న కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ : ఎండి రజాక్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 17/ అక్షరం న్యూస్‌బీ రామవరం నాగయ్యగడ్డలో ఎండి మజీద్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జరిగిన గ్యార్మి షరీఫ్ ఉత్సవంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం గ్యార్మి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న నాగయ్య గడ్డ వాసులకి ప్రోగ్రాం ఆర్గనైజ్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఈ యొక్క గ్యార్వి షరీఫ్ ను నిర్వహించుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామవరం నాగయ్య గడ్డ ముస్లిం సోదరులు, అలాగే నాయకులు కార్యకర్తలు నాగయ్య గడ్డ ప్రాంత ప్రజలు భారీ ఎత్తున గ్యార్మి షరీఫ్ ఉత్సవంలో పాల్గొని అనంతరం భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామాలలో బాల్య వివాహాలను నిషేధించాలీ

- **పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన జీవితం**
- **జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి : ఎం. రాజేందర్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్ 17/అక్షరం న్యూస్ బీ పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన సమాజ స్థాపన జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని కుంటి నాగులగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు నిరుద్యోగం, చదువుకోవాల్సిన వయసులో పనికి వెళ్లడం లాంటి ప్రధానమైన కారణాలు పేదరికంను సూచిస్తాయని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడం, దారిద్రరేఖకు దిగువన ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా పేదరికం తగ్గించవచ్చు అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామాలలో బాల్య వివాహాలను నిషేధించాలని కోరారు. పేదరికంను తగ్గించడం కోసం మహిళలు డ్వాక్రా గ్రూపులో చేరడం మరియు స్వయం సహాయక ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తోట మల్లేశ్వర రావు, పాల్వంచ టౌన్ ఎస్ఐ జీవన్ రాజ్, పారా లీగల్ వాలంటీర్స్ బాడీషా బిక్షమయ్య, ఎం. జానకిరామ్, కె.వీరభద్రం,ఆర్. పి నాగమణి, గ్రామ పెద్దలు దశరాజు, రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ‘బంద్’తో కేంద్రం దిగిరావాలి

- **బిసి రిజర్వేషన్ల అమలులో అడ్డంకులు సృష్టిస్తున్న కేంద్రం**
- **42శాతం రిజర్వేషన్ల అమలుతోనే బిసిలకు సముచిత న్యాయంసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
- **సిపిఐ జిల్లా కార్యాయం ‘శేషగిరిభవన్’లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 17/అక్షరం న్యూస్ కొత్తగూడెం : రాజకీయ పరమైన వక్రబుద్ధితోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 42శాంతం బిసి రిజర్వేషన్ల బిల్లు అమలులో అడ్డంకులు సృష్టిస్తోందని, దీన్ని తెలంగాణ సమాజం తిప్పికొట్టి కేంద్రానికి బుద్ది చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. రాష్ట్ర బిసి జేఏసీ పిలుపుమేరకు 18న జరగనున్న బంద్ జయప్రదం చేయాలనీ, బంద్ విజయవంతంకోసం చేపట్టాల్సిన కర్తవ్యాలపై రాజకీయ పక్షాలు, బిసి, సామాజిక, జర్నలిస్టు, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం ‘శేషగిరిభవన్’లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందని, దీనిపై రాష్ట్ర సభల్లో ఆమోదం చేసి పంపితే బిల్లుకు ఆమోదం లభించకుండా కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ చట్టసభలు, రాష్ట్ర ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతుంటే కేంద్రానికి వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిసి వర్గాల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ వారికీ సామజిక, ఆర్థిక, రాజకీయ ప్రతినిధ్యంలో తీరని అన్యాయం జరుగుతోందని, అక్కడి ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను కేంద్రం గుర్తించకుండా బిసి వర్గాల హక్కులను కాలరాసేవిధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం స్పందించి బిల్లు ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాల ద్వారా కేంద్రానికి కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. నేడు జరిగే బందు, నిరసన ఉద్యమాల ద్వారా కేంద్రానికి తెలంగాణ ప్రజల ఐక్యతను, పోరాట సత్తాను చవిచూపించాలని పిలుపునిచ్చారు. దీటి లక్ష్మీపతి అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విపక్ష పార్టీలు, బిసి, మైనార్టీ, సామజిక, జర్నలిస్టు సంఘాల నాయకులు కంచర్ల జమలయ్య, గొల్లపల్లి దయానంద్, రజాక్, అనుదీప్, కాసుల వెంకట్, వంగ వెంకట్, మద్దెల శివకుమార్, జక్కుల రాములు, యూసుఫ్, అబిద్, కురుమెళ్ళ శంకర్, భూపతి శ్రీను, కోడి లింగయ్య, డి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609